**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

సమాచార విభాగము, కేంద్రీయ కార్యాలయము

ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబయి-400001

వెబ్ సైట్ : www.rbi.org.in

ఫోన్: 91 22 2266 0502:

ఇ-మైల్ : helpdoc@rbi.org.in

ఫ్యాక్స్: 91 22 22660358

ఆగస్ట్ 24, 2015

## ఖార్‌గోనే నాగ్రిక్ సహకారి బ్యాంక్ మర్యాదిత్, ఖార్‌గోనే పై నగదు జరిమానా విధించిన ఆర్ బి ఐ

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949, (కో ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) సెక్షన్ 47A (1)(b) మరియు 46(4) ద్వారా తమకు లభించిన అధికారాలతో రిజర్వ్ బ్యాంక్, ఖార్‌గోనే నాగ్రిక్ సహకారి బ్యాంక్ మర్యాదిత్, ఖార్‌గోనే, పై రూ.1 లక్ష నగదు జరిమానా విధించింది. ఈ జరిమానా, మీ వినియోగదారుని తెలుసుకోండి (KYC), మరియు ఏంటీ మనీ లాండరింగ్ (AML) కు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ నిర్దేశాలను, మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు, సకాలం లో సరియైన 'అమలు నివేదికలు' దాఖలు చేయనందుకు, విరాళాలు మంజూరు చేసినందుకు, విధించడమైనది.

రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన సంజాయిషీ నోటీసుకు, ఆ బ్యాంక్ లిఖితపూర్వకంగా జవాబు ఇచ్చింది. బ్యాంక్ ఇచ్చిన జవాబునీ, వాస్తవాలని పరిశీలించిన తరువాత, ఉల్లంఘునలు నిరూపించబడ్డాయని, అవి నగదు జరిమానా విధించవలసినంత తీవ్రమైనవేనని రిజర్వ్ బ్యాంక్ నిర్ణయించింది.

సంగీతా దాస్

పత్రికా ప్రకటన: 2015-2016/477 డైరెక్టర్